అటవీ ప్రాంత సాయుధ దళాలను అభివృద్ధి చేసి ఆత్మరక్షణ పోరాటం ఉధృతం గా సాగుతున్న క్రమం లో కామ్రేడ్ వెంకురాములు తలకు వెల కట్టుబడి కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు వచ్చిన సందర్భంగా ఈ వెంకురాములు ఒక చోట బ్రహ్మన్న గా మరో ప్రాంతం లో పెద్దన్న గా చివరికి ఓంకార్ గా మారి సాయుధ పోరాట విరమణ సమయం లో నాయకత్వం వరంగల్ జిల్లా ప్రాంత బాధ్యతలు ఇచ్చినపుడు బయటికి వచ్చి ఓంకార్ పేరు తో నేటి వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ మాదన్న పేట గ్రామంలో నుంచి రహస్య , అర్ధ రహస్య బహిరంగ కార్యక్రమం లను నిర్వహించటం జరిగింది.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విరమణ తర్వాత మలి దశ భూ పోరాటం లో ఈ నర్సంపేట ప్రాంతంలో భూస్వాములు , ప్రభుత్వం భూములు ఒక లక్ష అరువై ఏడు వేల ఎకరాల భూములు పేద ప్రజలకు పంచటం జరిగింది. వ్యవసాయ రంగంలో సహకార వ్యవస్థ ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ దోపిడీ నుంచి రైతులను కాపాడాలని 1953 ప్రాంతంలో చెన్నారావుపేట లో పరస్పర రైతు వ్యవసాయ సహకార సంఘం ను తన సహచర కామ్రేడ్సు అర్జనపెల్లి వెంకటేశ్వరరావు, కంది వీరారెడ్డి గార్లతో కలిసి ఏర్పాటు చేసి రైతాంగం నకు పెద్ద దిక్కుగా మారినారు. ఫలితంగా 1962 లో నర్సంపేట శాసనసభ నియోజకవర్గం నుంచి కామ్రేడ్ అర్జనపెల్లి వెంకటేశ్వరరావు గెలుపొందారు. ఇది సహించలేక భూస్వామ్య వర్గం నాటి పాలక పార్టీ కాంగ్రెస్ అండదండలతో ఓంకార్ గారి పై అనేక తప్పుడు కేసులు దాడులు నిర్బంధం కొనసాగించింది. తప్పుడు కేసులో అరెస్టు అయి జైలు కు వెళ్ళడం అదే జైలు నుంచి 1967 ఎన్నికల లో పార్లమెంట్ అభ్యర్థి గా నామినేషన్ వేయడం జరిగింది.

1971 జూన్ 3 వ తేదీన దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో భూస్వామ్య భూములను పేదలకు పంచె ఉద్యమం లో ముందు వరుసలో ఉన్నందున కుసుంబ లింగయ్య ను నాటి భూస్వామ్య గుండాలు దారుణంగా నరికి హత్య కావించారు. రేబల్లె లో ప్రారంభమైన భూ పోరాటం తిరిగి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉప్పెనలా మారి దొరస్వామ్యంపై బుసలు కొట్టింది. పలితంగా దొరల భూస్వాముల భూములు వేలాది ఎకరాలు ప్రజలు సాధించారు. దావణంలా వ్యాపించిన ఈ పోరాటాలతో 1972 లో నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రజలు ఓంకార్ ను అసెంబ్లీ కి ఎన్నుకొన్న తీరు పీడిత ప్రజా ఉద్యమాలు ఆ ఉద్యమాలు నిర్మాణం చేసిన ఓంకార్ ను ప్రజలు హక్కున చేర్చుకొని 1994 వరకు ఐదు సార్లు అసెంబ్లీ కి గెలిపించారు.

గెలిచిన ఓంకార్ ప్రజల దైనందిక రోజు వారి సమస్యలతో పాటు దీర్ఘ కాలిక సమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చించి అనేక సమస్యలు పరిష్కారం కావడానికి చట్టాలు గా రావడానికి నేటికీ ఉమ్మడి ఆంధ్రపదేశ్ ప్రజలు అనుభవిస్తున్న సౌకర్యాలకు కారణం కామ్రేడ్ ఓంకార్.

అసెంబ్లీ లో పరిష్కారం కాని సమస్యలను ప్రజల్లో ఉంచి ప్రజా ఉద్యమం ద్వారా పాలక వర్గం యొక్క మెడలు వంచటంలో ఓంకార్ గారి కి సాటి మరొకరు లేరు.

నాడు ఉన్న నిధుల్లో అత్యధిక నిధులు నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి కి తేవటం లో ఓంకార్ గారు కృతకృత్యులయ్యారు.

పాకాల, మాదన్న పేట లాంటి పెద్ద చెరువుల అభివృద్ధి తో పాటు శ్రీ రాం సాగర్ ప్రాజెక్ట్ నీళ్ళు నర్సంపేట నియోజకవర్గం ని ప్రతి చెరువు కుంటలో కి రావడానికి చేసిన కృషి బృహత్తరమైన ది. గ్రామాల్లో విద్య వైద్యం, విద్యుత్, సాగునీరు, త్రాగు నీరు పథకాలను ప్రత్యేక దృష్టి పెట్టిన తీరు నేటికీ ప్రభుత్వ యంత్రాంగం ఓంకార్ ముందు చూపుకు అబ్బుర పడుతుంది. నేడు ఉన్నట్లుగా నిధులు ఓంకార్ శాసనసభ్యులు గా ఉన్నపుడు ఉంటే తెలంగాణ రాష్ట్రం లో నర్సంపేట నియోజకవర్గం మణిహారం గా నిలిచేది అనటం లో సందేహం లేదు.

ప్రభుత్వం భూములను రక్షించి ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం భూకబ్జాదారుల నుంచి కాపాడి ఉంచటం లో ఓంకార్ గారి ది బ్రహ్మం గారి చూపు లాంటిది అనే నానుడి నర్సంపేట ప్రజల్లో నేటికి ఉండటం మామూలు విషయం కాదు.

నేటి ఆర్ టి సి బస్టాండ్ స్థలం, యంపిడివో, ఆర్ డి వో ఆపీసు స్థలం, ప్రభుత్వం జూనియర్ డిగ్రీ కాలేజీ ల స్థలం, మహిళా డిగ్రీ జూనియర్ కాలేజి స్థలం, హైస్కూల్ స్థలం, మున్సిపల్ స్థలం ఇలా నేటికీ నర్సంపేట లో ఉన్న ప్రభుత్వ భూములు అన్ని ఓంకార్ గారి హయాంలో రక్షింప బడి రికార్డు చేయబడ్డవే.

ఇలా ప్రజల గురించి నిత్యం ఆలోచన చేస్తుండటంతో సహించలేక భూస్వామ్య పాలక వర్గం మరియు సంఘ విద్రోహ శక్తులు నాటి ప్రభుత్వ యంత్రాంగం కలిసికట్టుగా, విడివిడిగా సాగించిన మారణహోమం లో ఆణిముత్యాలు లాంటి నూట యాభై మంది కామ్రేడ్సు నేలకొరిగారు.

కార్యకర్తలను నాయకులను కాకుండా ఏకంగా ఉద్యమ నేత ను లేకుండా చేస్తే మా రాజ్యం ఆటలు సాగుతాయి అని 1978 ఆగష్టు 14 వ తేదీన మానుకోట బహిరంగ సభలో మాట్లాడి కామ్రేడ్ ఇంట్లో భోజనానికి వెలుతున్న సమయం లో కరెంటు తీసి వేసి కత్తులతో ఓంకార్ కడుపు లో పొడిచారు. చని పోయాడు అని ఒదిలి వెళ్ళారు.

కార్యకర్తల సహకారం తో యం జి యం వరంగల్ హాస్పిటల్ లో చేరి చికిత్స తో బతకి బయట పడ్డారు పొత్తి కడుపు లో ప్రమాదకరమైన కత్తి పోట్లతో ఓంకార్ బతుకడం నాడు చరిత్ర.

మరో సారి సాదరెడ్డి పల్లి గ్రామం వెలుతుండగా దాడికి ప్రయత్నం జరిగింది. కార్యకర్తల అప్రమత్తతో బయట పడ్డారు. అసెంబ్లీ కి వెళ్ళి వస్తుండగా ఓల్డ్ యం యల్ ఎ క్వార్టర్స్ వద్ద బాంబుల దాడి జరిగింది. అవి పేలక పోవడం తో ప్రమాదం నుండి బయటపడ్డారు. తెల్లవారు అసెంబ్లీ ఈ బాంబు ల దాడి పై చర్చ జరిగింది. నేటి పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో 1984 డిసెంబర్ 19 వ తేదీన సాయంత్రం పార్లమెంటు ఎన్నికల ప్రచారం బహిరంగ సభలో మాట్లాడుతున్న ఓంకార్ పై స్టెన్ గన్ తో పీపుల్స్ వార్ దుండగులు కాల్పులు జరిపారు. అపుడే పూల మాల వేస్తున్న 10 సంవత్సరాల మనోజ్ గౌడ్ అనే అబ్బాయి కి బుల్లెట్ దెబ్బ తగిలింది, అంతటితో ఆగకుండా బయపడి అంగరక్షకులు (గన్ మెన్) పారిపోగా ఓంకార్ పై 12 బుల్లెట్ల వర్షం కురిసింది. శరీరం గుండా 12 బుల్లెట్లు దూసుకు పోగా ఒక బుల్లెట్ మాత్రం వెన్నెముక లో ఉండి పోయింది, మరణించారు అని గుండాలు వెళ్ళిన తరువాత చెల్లాచెదురుగా ఉన్న కామ్రేడ్సు ఓంకార్ గారి నియం జి యం హాస్పిటల్ లో అమరజీవి డాక్టర్ సాంబమూర్తి గారు ఆపరేషన్ చేసిన తరువాత హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ తరలించటం జరిగింది కానీ బుల్లెట్ తీయడం ప్రాణానికి ప్రమాదం అని ఆ బుల్లెట్ శరీరం లో ఉన్న విషతుల్యం అవుతుంది అని మన దేశంలో విష రహిత బుల్లెట్ గా మార్చే సామర్థ్యం లేకపోవడం వలన నాటి సోవియట్ సోషలిస్టు రష్యా కు ఆ బుల్లెట్ తీయడం సాధ్యం కాకపోయినా విషం తుల్యం కాకుండా చేయ గలిగారు.

తిరిగి 1989 డిసెంబర్ 25 వ తేదీన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో ఎన్నికల విజయోత్సవ సభలో మాట్లాడుతున్న ఓంకార్ పై తొలి సారిగా ఏకే 47 తో పీపుల్స్ వార్ దళం దాడి చేసింది. జనం నుంచి వెంటనే లేచి తుపాకీ ఎక్కుపెట్టిన దుండగున్ని గమనించిన ఓంకార్ తన వైపు వస్తున్న ఏకే 47 బుల్లెట్ నుంచి వెంట్రుక వాసి లో తలతిప్పడం వలన చెవి చెంప వెంట దూసుకుపోయింది. ఈ కాల్పుల శబ్దం తో అప్రమత్తమైన కామ్రేడ్సు వెంటనే దుండగుల భారీ నుంచి ఓంకార్ ను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కృషి చేయగా మరి కొందరు కార్యకర్తలు దుండగుల వద్ద ఉన్న ఏకే 47 ను లాగేందుకు కలియబడ్డారు, కార్యకర్తల చేతిలో పడితే నా పని పాడుతారు అనుకొన్న హంతకుడు ఏకే 47 తో తనను ప్రతిఘటన చేస్తున్న కామ్రేడ్సు సిరి బొమ్మల లక్ష్మి నారాయణ, కత్తి సాంబయ్య లను దారుణం గా కాల్చి చంపి ప్రజలను బయోత్పాతులను చేసి ఆగంతకుడు పారిపోయాడు.

ఒక రకంగా ఈ చర్య ప్రపంచ చరిత్రలో ఎవరికి జరుగని చరిత్ర. ఇది ఓంకార్ విషయం లో యంసిపిఐ(యు) కార్యకర్తలు సాగించిన బొల్షవిక్ సాహసం త్యాగం. ఇది ఓంకార్ కోసమే జరిగింది.

ఎందుకు ఇంత సాహసం త్యాగం అంటే ఓంకార్ వ్యక్తి గా జీవించ లేదు.

ఓంకార్ ఒక వ్యవస్థగా జీవించారు.

ఆదివాసీ లకు భద్రాచలం కేంద్రంగా స్వయం పాలన కావాలని, గిరిజన గూడాలు, తండాలను గ్రామ పంచాయతీ లు చేయాలని, బిసి లకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, ఎవరి జనాభా ఎంతో అంతే దామాషా ప్రకారం రాజ్యాధికారం కావాలని, సంపన్న వర్గాలపై హస్తి పన్ను వేయాలని,భూ సంస్కరణలు పకడ్బందీ గా అమలు చేయాలని, మనువాద కార్పోరేట్ దోపిడీ అణిచివేత కు వ్యతిరేకంగా కుల వర్గ జమిలి కార్యాచరణ ఆచరించాలి అని సకల రంగాల్లో ఉన్న అవినీతి ని పెకిలించాలని, రాష్ట్ర అధికారాలు రాష్ట్రాలకు ఉండాలని కేంద్రం చేతిలో పరిమత జాతీయ అధికారాలు మాత్రమే ఉండాలని జాతులకు స్వయం పోషక ఆర్థిక పాలనా అధికారం ఉండాలని పార్టీ కార్యక్రమం ఉన్నది ఉన్నట్లుగా అమలు కావాలి అని బూర్జువా భూస్వామ్య పాలక పార్టీలకు వ్యతిరేకంగా వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తుల ప్రత్యామ్నాయం తప్ప మరో ప్రత్యామ్నాయం దేశానికి తగదు అని పోరాటం లో ఎన్నికల్లో ఆచరించి నైతిక విలువలకు కట్టుబడి అమలు చేసిన మహోన్నతమైన నేత మద్ది కాయల ఓంకార్.

ఆ మహానేత 18 వ వర్ధంతి సందర్భంగా యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్రం కమిటీ అక్టోబర్ 17 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాస్వామ్య హక్కులు నియంతృత్వ ధోరణులు వామపక్షాల కర్తవ్యం తో సభలను రాష్ట్ర వ్యాప్తంగా నివసిస్తున్న ది. ఈ సందర్భంగా అక్టోబర్ 17 వ తేదీన కామ్రేడ్ ఓంకార్ గారి 125 పిట్ల స్మారక స్థూపం వరంగల్ నర్సంపేట రహదారి మచ్చాపూర్ వద్ద పెద్ద ఎత్తున సభ జరుగుతోంది.

అదే విధంగా హైదరాబాద్ బాగ్ లింగం పల్లి ఓంకార్ భవన్ లో కూడా ఈ అంశం తో సభ జరుగుతోంది. ఈ సభలకు మేధావులు యువజన విద్యార్థి మహిళా కార్మిక కర్షక వర్గం పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి.

ధన్యవాదాలతో
గాదగోని రవి
తెలంగాణ యంసిపిఐ (యు)
రాష్ట్ర కార్యదర్శి
సెల్ నెంబర్ 739607271



సింగరేణి కార్మికుల సంక్షేమమే ముఖ్యం!

- ఆర్జీ-1, 2 ఇంక్లైన్ మైన్‌లో దుర్గామాతను దర్శించుకున్న కందుల సంధ్యారాణి
- కార్మికులకు అన్నప్రసాదం పంపిణీ.. వారి సేవలు వెలకట్టలేనివని వ్యాఖ్య

పెద్దపల్లి బ్యూరో,
అక్టోబరు 15 (డిడీ9 వార్త):

సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి అన్నారు. సింగరేణి ఆర్జీ1, 2 ఇంక్లైన్ మైన్‌లో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సింగరేణి కార్మికులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.. భూగర్భ గనుల్లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ బొగ్గు ఉత్పత్తి చేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ, అంకితభావం తెలంగాణ పారిశ్రామిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కఠిన సమైన పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తూ రాష్ట్ర విద్యుత్ అవసరాలు, దేశ ఆర్థిక అభివృద్ధికి కార్మికులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు.

కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమంతో పాటు వారి పిల్లల భవిష్యత్తుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గనుల్లో సురక్షితమైన పని వాతావరణం కల్పించడంతో పాటు కార్మికులకు అందాల్సిన సంక్షేమ సదుపాయాలు సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సేవాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ పింగళి అజమ్, బీఎంఎస్ సెంట్రల్ కమిటీ సభ్యుడు పెంచాల వెంకటస్వామి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ పోతారం విజయ్, బీఎంఎస్ కోఆర్డినేటర్ ఆకుల కోటేష్, బీఎంఎస్ నాయకులు సారంగపాణి, హరిణ్ పటేల్, అచ్చే సాయి, జక్కన బాలు, ఎరుకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





సింగరేణి కార్మికుల క్షేమం కోసం దుర్గమ్మకు ప్రత్యేక పూజలు!

- ఆర్జీ-3 ఏఎల్‌పీ మైన్‌లో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు
- అమ్మవారిని దర్శించుకున్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్


పెద్దపల్లి బ్యూరో,
అక్టోబరు 15 (డిడీ9 వార్త):


సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ దుర్గామాతను ప్రార్థించినట్లు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు.

రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సింగరేణి రామగుండం రీజియన్3 ఏరియా ఏఎల్‌పీ మైన్‌లో కొలువుదీరిన శ్రీ దుర్గాదేవి అమ్మవారిని గురువారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఉత్సవ కమిటీ సభ్యులు తిరుపతి యాదవ్‌ను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.... భూగర్భ గనుల్లో ప్రాణాలకు తెగించి బొగ్గు ఉత్పత్తి చేస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి కార్మికులు ఎల్లప్పుడూ క్షేమంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఏఎల్‌పీ మైన్‌లో దుర్గా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, సింగరేణి అధికారులకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లే రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క, మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, కొమురయ్య గౌడ్, ఏఎల్‌పీ పీఓ, మేనేజర్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.





రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

- **స్వల్పకాలిక పంటలతో సాగు ప్రణాళిక రూపొందించుకోవాలి.**
- **కూరగాయల సాగుపై ఆసక్తి కనబరచాలి.**
- **జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి డి. సంజీవరావు.**

ములుగు, డిడి 9 వార్త :



ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి డి. సంజీవరావు తెలిపారు.

అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా స్వల్పకాలిక పంటలతో సాగు ప్రణాళిక రూపొందించుకుని, కూరగాయల సాగుపై ఆసక్తి కనబరచాలని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 116 ఎకరాల్లో రైతులు కూరగాయలు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. మార్కెట్‌లో కూరగాయల ధరలు, వినియోగదారుల అవసరాలు, స్థానిక పరిస్థితులను అర్థం చేసుకుంటూ పంటలను ఎంపిక చేసుకుంటే మెరుగైన లాభాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. పంట చేతికొచ్చే సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని సాగు చేపట్టాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సూచిస్తోందని తెలిపారు. జిల్లాలో భూగర్భ జలమట్టం సుమారు 5.36 మీటర్ల లోతులో ఉన్నట్లు పేర్కొన్నారు. రైతులు తమ బోర్లలో నీటి లభ్యత, నేల స్వభావాన్ని పరిశీలించుకుని సాగు విస్తీర్ణాన్ని నిర్ణయించుకోవాలని అన్నారు. నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ పంట అవసరానికి అనుగుణంగా నీరందించాలని తెలిపారు.

టమాటా, వంగ, పచ్చిమిర్చి, బెండ, గోరుచిక్కుడు, ఆకుకూరలు వంటి కూరగాయ పంటల్లో స్థానిక పరిస్థితులకు అనువైన రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. పంట, రకాన్ని బట్టి సుమారు 30 రోజుల నుంచి నాలుగైదు నెలల వ్యవధిలో దిగుబడినిచ్చే స్వల్పకాలిక రకాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ముసగ సాగుకు ఆసక్తి ఉన్న రైతులు దాని పంటకాలం, నీటి అవసరాలపై ఉద్యాన వన శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని తెలిపారు.

కూరగాయ పంటలను బిందు సేద్యం ద్వారా సాగు చేయడం వల్ల నీటిని సమర్థంగా వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. నేలలో తేమను కాపాడేందుకు పంట అవశేషాలతో నేలను కప్పి ఉంచడం, కలుపును సకాలంలో తొలగించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ సాగు పనులు చేపట్టాలని తెలిపారు. పంటల ఎంపిక, నాణ్యమైన విత్తనాలు, నీటి యాజమాన్యం, సస్యరక్షణ విషయంలో ఉద్యాన వన శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ కూరగాయల సాగు చేపట్టాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కొత్త ఆలోచనలకు మార్గదర్శకంగా ‘ఇన్నోవేషన్ పంచాయతీ’

- **ఈ నెల 17న ములుగు కలెక్టరేట్‌లో నిర్వహణ.**
- **జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.**

ములుగు, డిడి9 వార్త :

గ్రామీణ ఆవిష్కర్తల ఆలోచనలను ప్రోత్సహించి, వాటి అభివృద్ధికి అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు ఈ నెల 17న ములుగు కలెక్టరేట్ కార్యాలయంలో ‘ఇన్నోవేషన్ పంచాయతీ’ నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ములుగు, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన ఆవిష్కర్తలు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు, రైతులు, యువత, చేతివృత్తిదారులు, గృహిణులు, అంకుర సంస్థల నిర్వాహకులు తమ వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలతో పాల్గొనాలని కోరారు.

కొత్త ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావడం, తయారు చేసిన నమూనాలను మెరుగుపరచడం, సాంకేతిక సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలపై నిపుణులు నేరుగా సలహాలు, సూచనలు అందిస్తారని తెలిపారు. ఆవిష్కరణలను వ్యాపార అవకాశాలుగా మలచుకోవడం, ఆర్థిక సహాయం పొందేందుకు అందుబాటులో ఉన్న మార్గాలపై మార్గదర్శకత్వం లభిస్తుందని పేర్కొన్నారు.

ఆవిష్కరణల అవసరం, అర్హతను బట్టి నమూనాల తయారీకి సహకరించే కేంద్రాలతో అనుసంధానం, మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ, అంకుర సంస్థల అభివృద్ధికి తోడ్పడే సంస్థల ద్వారా సహకారం పొందే అవకాశాలపై సూచనలు అందిస్తారని తెలిపారు. వ్యవసాయం, పారిశుద్ధ్యం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ వేదిక దోహదపడుతుందని పేర్కొన్నారు.

పాల్గొనేవారు తాము తయారు చేసిన ఆవిష్కరణల నమూనాలను వెంట తీసుకురావాలని సూచించారు. నమూనాలను తీసుకురావడం సాధ్యం కానివారు వాటి పనితీరును వివరించే చిత్రాలు, దృశ్యాలను తమ చరవాణిలో సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

ఆసక్తి గలవారు https://forms.gle/ptQKzxb7VCymuynT8 లింకు ద్వారా ముందస్తుగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మూడు జిల్లాల్లోని ఆవిష్కర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ ఆలోచనలను ఆవిష్కరణలుగా తీర్చిదిద్దుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంపత్ రావు కోరారు.

VPL సీజన్–3లో క్రికెట్ ధమాకా.. మైదానంలో హోరాహోరీ పోరు!

- **మత్తుకు నో.. క్రీడలకు జై!**


అక్టోబర్ 15:డిడి9 వార్త వెంకటాపురం.

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కాఫెడ్ మైదానంలో VCA ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెంకటాపురం ప్రీమియర్ లీగ్ (VPL) సీజన్-3 ఐదో రోజు ఉత్కంఠభరితంగా సాగింది. మూడు మ్యాచ్‌ల్లో ఆటగాళ్లు అద్భుత ప్రతిభతో ప్రేక్షకులను అలరించారు.

తొలి మ్యాచ్‌లో వైకింగ్ వారియర్స్‌పై హేమాచల వారియర్స్ ఘన విజయం సాధించగా, రెండో మ్యాచ్‌లో ఎస్ఎస్ వారియర్స్‌పై సాయి మెస్ లెవెన్ 52 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. మూడో మ్యాచ్‌లో హేమాచల వారియర్స్‌పై దుర్గమ్మ ఏ లెవెన్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది.

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌లుగా వట్టం నరేందర్, ఉదయ్, నటరాజ్ నిలిచారు. వట్టం నరేందర్‌కు ముఖ్య అతిథి డిప్యూటీ తహసీల్దార్ మహేందర్ పురస్కారం అందజేసి అభినందించారు.

“సే నో డ్రగ్స్” నినాదంతో యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి, క్రీడల వైపు నడిపించడమే లక్ష్యంగా VPL సీజన్-3 కొనసాగుతోందని వెంకటాపురం క్రికెట్ అసోసియేషన్ నిర్వాహకులు తెలిపారు.



పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

- **ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో, సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

గుండాల అక్టోబర్ 15 (డిడి 9వార్త):

పేదల సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు, అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు.

గుండాల మండలం ముత్తాపురం గ్రామపంచాయతీ పరిధిలో లబ్ధిదారు తురుబాక నాగేంద్ర నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. సొంత ఇల్లు కుటుంబానికి భద్రతతో పాటు ఆత్మగౌరవాన్ని, భవిష్యత్తుపై భరోసాను కల్పిస్తుందని అన్నారు. అనంతరం గుండాల రైతు వేదికలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు వాటిని అందజేశారు. స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజా పంపిణీ వ్యవస్థ సేవలు మరింత సులభతరం కానున్నాయని, కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థికంగా తోడ్పడుతున్నాయని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పేదల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో గుండాల ఎంఆర్ఓ సంగీత, ఎంపీడీవో బాలరాజు, హౌసింగ్ ఏఈ రాజేష్, ఏవో వెంకటరమణ, ఎంపీవో త్రిలోక్, పంచాయతీ కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పొంబోయిన ముత్తయ్య, జిల్లా కార్యదర్శి ఎస్కే ఖదీర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊకె బుచ్చయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధార అశోక్, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





పట్టభద్రులారా.. ఎమ్మెల్సీ ఓటరుగా వెంటనే నమోదు చేసుకోండి....!

- **పట్టభద్రులారా.. ఎమ్మెల్సీ ఓటరుగా వెంటనే నమోదు చేసుకోండి....!**
- **BRS కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి, కాసాని చంద్రమోహన్, డాక్టర్ ప్రసాద్ రావు పిలుపు...**
- **అశ్వారావుపేటలో ఉచిత ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమానికి భారీ స్పందన...!**
- **నవంబర్ 6 ఆఖరు తేదీ.. గ్రాడ్యుయేట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి...**

అశ్వారావుపేట:అక్టోబర్15(డిడి 9వార్త)

అశ్వారావుపేట మండల పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని BRS కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి, నాయకులు కాసాని చంద్రమోహన్, డాక్టర్ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు.

కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి నివాస ప్రాంగణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉచిత నమోదు శిబిరానికి స్థానిక పట్టభద్రుల నుంచి భారీ స్పందన లభిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... నవంబర్ 1, 2023 నాటికి గుర్తింపు పొందిన కాలేజీ లేదా యూనివర్సిటీ నుంచి డిగ్రీ లేదా ఇతర సమాన స్థాయి చదువులు పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటుకు అర్హులని స్పష్టం చేశారు. దరఖాస్తు చేయడానికి నవంబర్ 6 చివరి తేదీ అని గుర్తుచేశారు. పట్టభద్రులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేస్తున్నామని, అర్హులందరూ ఈ అవకాశాన్ని వాడుకుని ఓటరుగా నమోదు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, నాయకులు గుడవర్తి వెంకటేశ్వరరావు, మొటూరి మోహన్, కృష్ణ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పట్టభద్రులు పాల్గొన్నారు.



వెట్టిచాకిరి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

- **‘స్వేచ్ఛా రథం’ ప్రచార వాహనం ప్రారంభం**
- **జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి**

ములుగు, డి డి 9 వార్త :

వెట్టిచాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి అన్నారు. గురువారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కార్మిక శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంస్థ సమన్వయంతో వెట్టిచాకిరి నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన ‘స్వేచ్ఛా రథం’ ప్రచార వాహనాన్ని అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టిచాకిరి, బలవంతపు శ్రమ నుంచి కార్మికులకు విముక్తి కల్పించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. కార్మికులు తమ హక్కులను తెలుసుకోవాలని, వారి రక్షణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇటుక బట్టీలు, చేపలు, రొయ్యల పెంపక కేంద్రాలు, గనులు, రాతి క్వారీలు, వ్యవసాయ క్షేత్రాలు, ఇతర అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులకు ఈ ప్రచార వాహనం ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వెట్టిచాకిరి బాధితులు, అటువంటి పరిస్థితులను గుర్తించిన ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 08069434343ను సంప్రదించి సమాచారం అందించాలని కోరారు.

కార్యక్రమంలో ప్రత్యేక కళాజాత బృందం వెట్టిచాకిరి నిర్మూలనపై ప్రదర్శించిన అవగాహన నాటిక కలెక్టరేట్ సిబ్బందిని ఆకట్టుకుంది. కార్మికులు ఎదుర్కొనే ఇబ్బందులు, వారి హక్కుల పరిరక్షణ ఆవశ్యకతను కళాకారులు నాటిక రూపంలో వివరించారు. అనంతరం వెట్టిచాకిరి నిర్మూలనపై అవగాహన పోస్టర్‌ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేస్తామని అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారి వినోద, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫిక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి అల్లం రాజకుమార్, పర్యవేక్షకులు మంజుల, మహేష్ బాబు, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వైద్యులు సమయపాలన తప్పక పాటించాలి..

- **ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ కోరం క్రాంతి కుమార్..**

అక్టోబర్ 15 డిడి9 వార్త వెంకటాపురం.

వెంకటాపురం మండలంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటీడీఏ ఏటూరునాగారం వైద్యాధికారి డాక్టర్ కోరం క్రాంతి కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరుకావాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో డాక్టర్ కోరం క్రాంతి కుమార్తో పాటు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజల జీవితాల్లో వెలుగులు.. ప్రజాసేవే రాజకీయ ధ్యేయంగా భూక్య జంపన్న!

- **వైద్యం, విద్య, ఉపాధి రంగాల్లో నిరంతర సేవలు.. ప్రజల ఆదరణే తన బలంగా ముందుకు సాగుతున్న జంపన్న**

కన్నాయిగూడెం/అక్టోబర్ 15(డిడి9 వార్త)

ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపూర్‌లో బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన 33వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వినియోగించుకున్నారు ఆర్థిక ఇబ్బందులతో కంటి వైద్యం చేయించుకోలేని పేదలకు అండగా నిలవాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కంటి చూపు లోపం ఉన్నవారికి ఉచిత ఆపరేషన్ కొరకు ప్రత్యేక బస్సులో హైదరాబాద్లోని శంకర ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది

కేసీఆర్ కంటి వెలుగు స్ఫూర్తితో పేదలకు వైద్య సేవలు

ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం తనకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. పేదలు, వృద్ధులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో గత రెండున్నర సంవత్సరాలుగా ములుగు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కంటి వైద్య శిబిరాలతో పాటు విద్యార్థులకు ఆర్థిక సహాయం, కంప్యూటర్ శిక్షణ, నిరుద్యోగ యువతకు జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి కార్యక్రమాలను కూడా కొనసాగిస్తున్నట్లు వివరించారు.

“జంపన్న గారు చేస్తున్న సేవలతో మళ్లీ కంటి చూపు పొందుతున్నాం”

శిబిరానికి హాజరైన పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి సమస్యలకు సరైన చికిత్స చేయించుకోలేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో భూక్య జంపన్న ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం తమకు ఎంతో ఉపయోగపడుతోందని సంతోషం వ్యక్తం చేశారు. “జంపన్న గారు ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల మాలాంటి పేదలకు కంటి పరీక్షలు, అవసరమైన ఆపరేషన్లు ఉచితంగా అందుతున్నాయి. గతంలో కంటి చూపు సమస్యలతో ఇబ్బందులు పడిన మాలాంటి వారికి మళ్లీ చూపు పొందే అవకాశం కలుగుతోంది. డబ్బులు ఖర్చు చేయలేని పరిస్థితుల్లో మాకు అండగా నిలుస్తూ, మా జీవితాల్లో వెలుగులు నింపుతున్న జంపన్న గారికి ఎప్పటికీ రుణపడి ఉంటాం” అని లబ్ధిదారులు భావోద్వేగంగా పేర్కొన్నారు.

పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, రాజకీయాలు కేవలం ఎన్నికలు, పదవులకే పరిమితం కాకూడదని, ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉండటమే నిజమైన ప్రజాసేవ అని స్పష్టం చేశారు. పేదలకు వైద్యం, విద్యార్థులకు చదువు, యువతకు ఉపాధి అవకాశాలు అందించేందుకు తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమ స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కొనసాగిస్తూ, ములుగు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పప్పు వెంకట్ రెడ్డి సీనియర్ నాయకులు, నాగ రమేష్, తుక్కని శ్రీనివాస్ కమలాపురం గ్రామ అధ్యక్షుడు, సిద్ధంశెట్టి లక్ష్మణరావు, గోస్కుల లక్ష్మి మండల మహిళా అధ్యక్షురాలు, డీజే రాజేష్,చుక్క రిసార్ట్, పంపాన పార్వతి ఉపాధ్యక్షురాలు, పగడాల వెంకట్ రెడ్డి, గోమాస చందర్రావు,ఎండి జాంగిర్,డాక్టర్ గుడిసేవ నాగేశ్వరరావు,ఆకుల ప్రభాకర్,పాషా,జెట్టి లక్ష్మి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.







తాడ్వాయిలో కోతుల దాడులతో ..ప్రజలు, బెంబేలు!!

- **తాడ్వాయిలో కోతుల బెడద తో ప్రజలు, విద్యార్థులు**
- **ఇళ్లలోనే కాదు.. రోడ్డుపై కూడా దాడులు..!**
- **గాయపరిచిన ఘటనలు ఉన్నాయంటూ ఆందోళన..**
- **గ్రామపంచాయతీ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి,...**

ఏటూరునాగారం క్రైండి డి 9 వార్త అక్టో.15,

మండల కేంద్రమైన తాడ్వాయిలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు, విద్యార్థులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ నుంచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్ల వరకు, ఆశ్రమ పాఠశాల నుంచి మంచినీళ్ల బావి వరకు కోతుల గుంపులు సంచరిస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఇళ్లలోకి,దుకాణాల్లోకి చొరబడటమే కాకుండా రోడ్డుపై కనిపించిన వారిపైకి దూసుకెళ్తూ దాడులకు పాల్పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రోడ్డుపై కనిపిస్తే దాడులేనా..?

కోతులు గుంపులుగా వచ్చి దుకాణాల వద్దకు వచ్చే చిన్నారుల చేతుల్లోని సామగ్రి,ఆహార పదార్థాలను లాక్కెళ్తున్నాయని ప్రజలు చెబుతున్నారు. ప్రయాణికులు తినుబండారాలు,మొక్కజొన్న కంకులు పట్టుకుని వెళ్తుంటే వెంటపడి లాక్కోవడంతో పాటు భయపెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కోతులు మీదపడి గాయపరిచిన ఘటనలు కూడా ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. బస్టాండ్ పరిసరాల్లోని ఇళ్లు, దుకాణాల్లోకి చొరబడి వస్తువులను ఎత్తుకెళ్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

విద్యార్థులకు తప్పని భయం..!

తాడ్వాయి ఆశ్రమ పాఠశాల పరిసరాల్లో కోతుల సంచారం విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది.అత్యవసర పనుల నిమిత్తం బయటకు వచ్చినప్పుడు కోతులు మీదకు వస్తుండటంతో పిల్లలు భయపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు బస్టాండ్,అంబేడ్కర్,కొమురం భీమ్ విగ్రహాల పరిసరాల్లోనూ కోతుల



బెడద ఎక్కువగా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు.

గ్రామపంచాయతీ ఇప్పటికైనా స్పందించేనా..?

రోజురోజుకూ పెరుగుతున్న కోతుల బెడదతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ముఖ్యంగా చిన్నారులు,విద్యార్థులు, మహిళలు, వృద్ధుల భద్రతపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి సంబంధిత అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరుతున్నారు.కోతుల బెడద నివారణకు తగిన చర్యలు చేపట్టి ప్రజలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.కోతుల బెడద నుంచి తాడ్వాయికి విముక్తి ఎప్పుడు..? ప్రజల ఆందోళనకు అధికారులు ఎప్పుడు స్పందిస్తారు..? అన్నది వేచి చూడాల్సిందే.!



దినకర్మకు సిద్ధబోయిన బిక్షపతి కుటుంబానికి 8000 రూపాయలు ఆర్థిక సహాయం

- **కాల్వపల్లి సిద్ధబోయిన బిక్షపతి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ**
- **రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క ఆదేశాల మేరకు**
- **జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న , మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి సూచనలతో**

తాడ్వాయి డిడి9 వార్త

తాడ్వాయి మండలములోని కాల్వపల్లి గ్రామానికి చెందిన సిద్ధబోయిన బిక్షపతి దశదిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 8000/ అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడ్వాయి మండలం , కాల్వపల్లి గ్రామానికి చెందిన సిద్ధబోయిన బిక్షపతి ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి దశ దిన కర్మకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా రూ. 8000/ అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మృతుడి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈకార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు యాషాడపు మల్లయ్య , సర్పంచ్ కోరగట్ల సృజన వెంకన్న , ఉపసర్పంచ్ సిద్ధబోయిన కార్తీక్ , గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్ధబోయిన శ్రీనివాస్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పురుషోత్తం నారాయణ , యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్ , మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి రవి , పీరీల శ్రావణ్ , వార్డ్ మెంబర్ సభ్యులు కోరగట్ల సాయి కిరణ్ , యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఆలం రామన్న , ఉపాధ్యక్షులు రాసాల సురేష్ , సిద్ధబోయిన నరసింగరావు , యాలం రవి , కొప్పుల కార్తీక్ , సిద్ధబోయిన రమేష్ యాలం అశోపతి , కోరగట్ల జగన్ , కొప్పుల వెంకటయ్య , కొప్పుల శ్రీను , ఆలెం సతీష్ , తదితర నాయకులు , గ్రామస్థులు పాల్గొన్నారు

భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్య కల్యాణం

భద్రాచలం టౌన్ , అక్టోబర్ 15 (డీ డీ 9 వార్త)

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం గురువారం వైభవంగా జరిగింది. శ్రీరామ సేవ మండపంలో స్వామి వారిని అందంగా అలంకరించి సింహాసనం పై ఆసీనులను చేశారు. అనంతరం స్వామి వారికి కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన అర్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీల కర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం వైభవంగా నిర్వహించారు.



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- **రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు**
- **జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి , మాజీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ సూచనలతో**

తాడ్వాయి మండలం డిడి9 వార్త



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేసిన బయ్యక్కపేట గ్రామ సర్పంచ్ సూరకంటి సమ్మక్క గోవర్ధన్ తాడ్వాయి మండలం , బయ్యక్కపేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేసిన బయ్యక్కపేట గ్రామ సర్పంచ్ సూరకంటి సమ్మక్క గోవర్ధన్ ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మడకం శోభన్ , ఎలా సంపత్ , తదితర నాయకులు పాల్గొన్నారు

గోదావరి వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం..

- **ఆచూకీ కోసం పోలీసుల విజ్ఞప్తి..**

అక్టోబర్15 డిడి9 వార్త వెంకటాపురం.

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఏకన్నగూడెం గ్రామ శివారులో గోదావరి నది వద్ద అక్టోబర్ 15న గుర్తుతెలియని పురుషుడి మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెంకటాపురం ఎస్సై కె. తిరుపతిరావు తెలిపారు.
మృతుడిని ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే వెంకటాపురం పోలీసులను సంప్రదించి సమాచారం అందించాలని ఎస్సై విజ్ఞప్తి



చేశారు.

అధ్యక్ష పీఠం మళ్లీ ఆయనకే..!

- **అధ్యక్షుడిగా సయ్యద్ హుస్సేన్ పునర్నియామకం.. పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం!**

అక్టోబర్ 15 డిడి9 వార్త వెంకటాపురం.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సీనియర్ నాయకులు సయ్యద్ హుస్సేన్ మరోసారి నియమితులయ్యారు. పార్టీ పట్ల నిబద్ధత, కార్యకర్తలకు అండగా నిలిచే నాయకత్వం, పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా అధిష్టానం ఆయనకు మరోసారి బాధ్యతలు అప్పగించింది అని పార్టీవర్గాలు తెలిపాయి.
ఈ సందర్భంగా సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ, అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కార్యకర్తలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో



ఉంటూ, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.
తన పునర్నియామకానికి సహకరించిన అధిష్టానానికి, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సయ్యద్ హుస్సేన్ పునర్నియామకంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశాయి.

తుడుం దెబ్బలో మరో కమిటీ ఏర్పాటుపై తీవ్ర అభ్యంతరం..

- **రెండేళ్ల కాలపరిమితి ఉండగానే కొత్త కమిటీ ఎలా ఏర్పాటు చేస్తారు?**
- **రాష్ట్ర అధ్యక్షుడు జోక్యం చేసుకుని స్పష్టత ఇవ్వాలి: మండల కమిటీ డిమాండ్.**

అక్టోబర్ 15.డిడి9 వార్త వెంకటాపురం.

ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) వెంకటాపురం మండలంలో ఇప్పటికే కమిటీ కొనసాగుతుండగా, మరో నూతన కమిటీ ఏర్పాటు చేయడంపై ప్రస్తుత మండల కమిటీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కొమరం భీమ్ విగ్రహం వద్ద వర్కింగ్ ప్రెసిడెంట్ సోడి శ్రీను అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఈ అంశంపై చర్చించారు.
మండల అధ్యక్షుడు తుర్స చంటి దొర మాట్లాడుతూ, 2025 ఆగస్టు 4న రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీకి రెండేళ్ల కాలపరిమితి ఉందని తెలిపారు. ప్రస్తుత కమిటీకి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మరో కమిటీని ఏర్పాటు చేయడం సంఘం నిబంధనలకు విరుద్ధమని అభ్యంతరం వ్యక్తం చేశారు.
రాష్ట్ర అధ్యక్షుడు వెంటనే జోక్యం చేసుకుని, ప్రస్తుత కమిటీ కొనసాగింపుపై, కొత్త కమిటీ ఏర్పాటుపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ హక్కుల సాధన కోసం ఐక్యంగా పనిచేయాల్సిన సమయంలో ఇలాంటి పరిణామాలు సంఘంలో విభేదాలకు దారితీయకుండా రాష్ట్ర నాయకత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకుడు పాయం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు మిచ్చ సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సోడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





సేవా కార్యక్రమాలతో నరేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **-తిరుమలాయపాలెంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ.. రోగులకు పండ్ల పంపిణీ**

తిరుమలాయపాలెం,అక్టోబర్ 15, డి డి 9 వార్త :

తిరుమలాయపాలెం మండల పరిధిలోనే కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కాంగ్రెస్ శ్రేణులు, ఆయన అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో తమ అభిమానాన్ని చాటుకోవడంతో పాటు, తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.
నరేష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకుడిపై తమకున్న అభిమానాన్ని నినాదాలు, ర్యాలీ ద్వారా వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రికి చేరుకొని రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ.. "జన్మదిన వేడుకలు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా, నలుగురికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడమే నిజమైన ఆనందం. ప్రజల మధ్య ఉంటూ, ప్రజల కోసం పనిచేసే నాయకులకు ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి" అని పేర్కొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం.... సేవే లక్ష్యంగా ముందడుగు!

జన్మదిన వేడుకల్లో భాగంగా శుభలేఖలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.



"రక్తదానం ఒకరి జీవితంలో వెలుగులు నింపే మహత్తరమైన దానం. మనం చేసే చిన్న సహాయం మరొకరికి పునర్జన్మను ప్రసాదించవచ్చు" అనే సందేశంతో సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యమిచ్చారు.
నాయకుడి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ర్యాలీ, రోగులకు పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరం వంటి కార్యక్రమాలు అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఆడంబరాలకు మాత్రమే పరిమితం కాకుండా, సేవా కార్యక్రమాల ద్వారా జన్మదిన వేడుకలకు సార్థకత చేకూర్చడం అభినందనీయమనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్ సర్పంచులు మోర అనిల్ రెడ్డి వనవాసం నరేందర్ రెడ్డి గుమ్మడి దేవబిక్షం నందిపాటి మల్లి కార్జున్ అన్నెపర్తి రవి గండు చంద్రయ్య మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ కట్కూరి శ్రీనివాస్ రెడ్డి కొప్పుల రామ్ రెడ్డి మోరపాక నాగయ్య ఓరా వెంకటేశ్వర్లు మెట్టు అనిల్ కుమార్ గుగులోత్ బద్రునాయక్ షేక్ షకీల్ పాషా నల్లబెల్లి లింగయ్య గోళ్ళ లింగయ్య తదితరులు పాల్గొన్నారు

జనగామమున్సిపల్ కార్మికుల హక్కుల సాధనకు రాష్ట్రవ్యాప్త మహా ధర్నా

- **జనగామ మున్సిపల్ కార్మికుల చలో హైదరాబాద్**

జనగామ అక్టోబర్ 15 (డిడి9) వార్త

జనగామ: మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధన కోసం హైదరాబాద్‌లోని లక్ష్మీకాపూల్‌లో ఉన్న సీడీఎంఏ (CDMA) రాష్ట్ర కార్యాలయం ఎదుట నిర్వహించిన రాష్ట్రవ్యాప్త మహా ధర్నాలో పాల్గొనేందుకు జనగామ మున్సిపల్ కార్మికులు తరలివెళ్లారు. భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మిద్దపాక రాజు ఆధ్వర్యంలో, యూనియన్ గౌరవ అధ్యక్షులు మల్లిగారి రాజన్న నాయకత్వంలో కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మిద్దపాక రాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన G.O.Rt.No.1181ను వెంటనే రద్దు చేయాలని, గత ప్రభుత్వం జారీ చేసిన G.O.Ms.No.60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గించకూడదని, పబ్లిక్ హెల్త్ వర్కర్, నాన్ పబ్లిక్ హెల్త్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి ప్లంబర్, ఫిట్టర్, డ్రైవర్, వర్క్ ఇన్‌స్పెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్, బిల్ కలెక్టర్ తదితర హోదాల్లోనే కొనసాగించాలని కోరారు. ఇప్పటివరకు చెల్లిస్తున్న పాత వేతనాలను యథావిధిగా కొనసాగించాలని, ఈ ఐదు ప్రధాన డిమాండ్ల సాధనకు కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మిద్దపాక రాజు, డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మసి రాజు, కోశాధికారి బొట్ల నాగరాజు, మహిళా అధ్యక్షురాలు గుర్రం లక్ష్మి, వాటర్ సెక్షన్ అధ్యక్షులు బొట్ల భాస్కర్, తిప్పారపు కళ్యాణ్, చింత నాగేష్, గంధంమల్ల లక్ష్మి, కన్నారపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం మండలానికి విద్యుత్ ఏఈని వెంటనే నియమించాలి..

- **రైతుల సమస్యలు పరిష్కరించాలి..**
- **గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్..**

అక్టోబర్ 15 డిడి9 వార్త వెంకటాపురం.



మండలంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అన్నారు. ఈ సమస్యపై జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ఈ జె. నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. డీడీలు చెల్లించి ఏడాది గడుస్తున్నా ఆదివాసీ రైతులకు కొత్త త్రీఫేస్ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. వెంటనే ఏఈని నియమించి, పెండింగ్‌లో ఉన్న విద్యుత్ లైన్ల పనులు పూర్తి చేసి రైతులకు సకాలంలో విద్యుత్ సరఫరా అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ధనలక్ష్మీ అలంకారంలో దర్శనమిచ్చిన
లక్ష్మీతాయారు అమ్మవారు

భద్రాచలంటౌన్,అక్టోబర్ 15(డీడీ9వార్త)




భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీలక్ష్మీతాయారు అమ్మవారు ధనలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, సహస్రధారాభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గురువారం అమ్మవారు ధాన్యలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతే ప్రామాణికం..
తేమశాతం పరిశీలన తప్పనిసరి

- **తడిసిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయొద్దు**
- **ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జిలకు జీసీసీ డీఎం రామానందం సూచన**

భద్రాచలం టౌన్ , (డీ డీ 9 వార్త)

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు విక్రయించేందుకు తీసుకొచ్చే వరి ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని జీసీసీ డీఎం రామానందం సూచించారు. గురువారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జీసీసీ మేనేజర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జిలకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నాణ్యతా ప్రమాణాలు, తేమశాతం నిర్ధారణ, సాంకేతికంగా ధాన్యాన్ని పరిశీలించే విధానాలపై ఈ శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం రామానందం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల పరిధిలోని రైతులు తమ వరి ధాన్యాన్ని విక్రయించేందుకు తీసుకొచ్చినప్పుడు ఇన్ చార్జిలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ధాన్యాన్ని పైపైన పరిశీలించి కొనుగోలు చేయకుండా, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం అన్ని అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ముఖ్యంగా ధాన్యం తడిసిందా లేదా, తేమశాతం ఎంత ఉంది అనే అంశాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే కొనుగోలుపై నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే సేకరించి, నిల్వ చేసే సమయంలోనూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ధాన్యంలో తేమశాతాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలని, తడిసిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దని కేంద్రాల ఇన్ చార్జిలకు స్పష్టం చేశారు. రైతుల నుంచి ధాన్యం సేకరించే సమయంలో సాంకేతిక ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. అనంతరం సివిల్ సప్లైస్ టెక్నికల్ ఇన్ చార్జి సతీష్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే దాని నాణ్యత, తేమశాతాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు సమయంలో సాంకేతికంగా ఎలాంటి అంశాలను గమనించాలి, నాణ్యతను ఏ విధంగా నిర్ధారించాలి అనే విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కొనుగోలు ప్రక్రియలో ఇన్ చార్జిలు పాటించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జీసీసీ మేనేజర్లు సమ్మయ్య, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చెందిన 30 మంది ఇన్ చార్జిలు, జీసీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




శ్రీరామ నామమే మనకు శాంతిని, ధైర్యాన్ని, ధర్మమార్గంలో నడిచే స్ఫూర్తిని ప్రసాదిస్తుంది

- **భక్తిశ్రద్ధలతో అరణ్యకాండ పారాయణం**

భద్రాచలం టౌన్ ,
అక్టోబర్ 15 (డీ డీ 9 వార్త)

శ్రీరామ నామమే మనకు శాంతిని, ధైర్యాన్ని, ధర్మమార్గంలో నడిచే స్ఫూర్తిని ప్రసాదిస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న శ్రీ రామాయణ మహా పారాయణ మహోత్సవంలో భాగంగా గురువారం నాలుగో రోజు అరణ్యకాండ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామాయణ పారాయణంలో పాల్గొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు అరణ్యకాండ పారాయణంను భక్తిశ్రద్ధలతో పఠించారు. శ్రీరాముని ఆదర్శాలు, ధర్మనిష్ఠ, త్యాగనిరతి, సత్యసంధతలను స్మరించుకున్నారు. అరణ్యకాండలోని ప్రతి ఘట్టం మనిషి జీవితానికి ఒక మార్గదర్శకంగా నిలుస్తుంది. కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యాన్ని కోల్పోకూడదని, అన్యాయాన్ని సహించకుండా ధర్మాన్ని కాపాడాలని, కుటుంబ బంధాలను గౌరవించాలని, ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలని రామాయణం బోధిస్తుంది. అధర్మం ఎంతటి శక్తివంతంగా కనిపించినా చివరికి ధర్మమే విజయాన్ని సాధిస్తుందనే విశ్వాసాన్ని శ్రీరాముని జీవితం కలిగిస్తుందన్నారు. శ్రీ రామాయణ మహాపారాయణం ద్వారా భక్తులు రామాయణంలోని ఘట్టాలను తెలుసుకోవడంతో పాటు వాటిలోని నీతిని తమ జీవితాల్లో ఆచరించేందుకు ప్రేరణ పొందుతున్నారు. శ్రీ రాముని ఆదర్శాలు, సీతమ్మవారి సహనం, లక్ష్మణస్వామి సేవాభావం, జటాయువు త్యాగం, శబరి భక్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని తెలిపారు. శ్రీరామ నామస్మరణతో సకల జనులకు శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని, ధర్మమార్గంలో నడిచే శక్తిని స్వామివారు ప్రసాదించాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం స్థానాచార్యులు కేఈ స్థలశాయితో పాటు దేవస్థానం వైదిక సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వక్తలు పాల్గొన్నారు.



మేడారంలో గద్దెల పరిసరాల అభివృద్ధి పనులు అద్భుతం..!

- **రాత్రివేళల్లో హైమాస్ట్ లైట్ల వెలుగుల్లో దైవదర్శనం**
- **మినీ జాతరకు ముస్తాబవుతున్న గద్దెల ప్రాంగణం**
- **దేవస్థానం ఈఓ మల్లేశం పర్యవేక్షణలో పనులు వేగవంతం**

ఏటూరునాగారం క్రైం,,,
డి డి 9 వార్త అక్టోబర్ 15:

మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల సన్నిధిలో గద్దెల పరిసరాల అభివృద్ధి పనులు పూర్తికావడంతో ప్రాంగణం సరికొత్త శోభను సంతరించుకుంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా దేవస్థానం అధికారులు చేపట్టిన పనులు ఆకట్టుకుంటున్నాయి.ముఖ్యంగా రాత్రివేళల్లో భక్తులు ప్రశాంతంగా వనదేవతలను దర్శించుకునేందుకు హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడంతో గద్దెల ప్రాంగణం వెలుగులతో కళకళలాడుతోంది. గతంతో పోలిస్తే ఈసారి మినీ జాతరను దృష్టిలో ఉంచుకొని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గద్దెలకు ఎదురుగా ఉన్న ప్రధాన ద్వారం పనులు పూర్తికావడంతో ప్రాంగణం మరింత అందంగా కనిపిస్తోంది.పరిసరాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తికావడంతో మినీ జాతరకు గద్దెలు ముస్తాబవుతున్నాయి.

ఈఓ ప్రత్యేక చొరవతో పనుల్లో వేగం..!

గతంలో మహా జాతరకు ఆరు నెలల ముందు కూడా కొన్ని పనులు కొనసాగిన పరిస్థితులు ఉండగా, ఈసారి అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. దేవస్థానం ఈఓ మల్లేశం ఆదేశాలతో కాంట్రాక్టర్‌ను పనులు వేగవంతం చేయాలని పురమాయించడంతో పాటు, గద్దెల వద్దే సిబ్బంది ఉండి పనులను నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు చేపట్టినట్లు సమాచారం.దీంతో పనులు చకచకా పూర్తయ్యాయని స్థానికంగా చర్చ జరుగుతోంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పనుల నాణ్యత, సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టి సారించడం అభినందనీయమని భక్తులు పేర్కొంటున్నారు.

హైమాస్ట్ లైట్ల వెలుగుల్లో దైవదర్శనం..!

రాత్రివేళల్లో హైమాస్ట్ లైట్ల వెలుతురులో వనదేవతలను దర్శించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడం భక్తులకు ఎంతో సౌకర్యంగా మారింది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి మేడారంలో బస చేస్తున్న భక్తులు సైతం రాత్రి వేళల్లో దైవదర్శనం చేసుకునేందుకు ఈ లైట్ల వెలుతురు ఎంతగానో ఉపయోగపడుతోంది.



చల్లని వాతావరణంలో ప్రశాంతంగా దర్శనం చేసుకునే అవకాశం కలగడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

తాగునీటి సౌకర్యం.. భక్తులకు ఊరట..!

దైవదర్శనానికి వచ్చే భక్తులు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఓ దాత ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ను అందుబాటులో ఉంచారు. దేవస్థానం సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ భక్తులకు సేవలం దిస్తున్నారు. భక్తుల అవసరాలను గుర్తించి తాగునీరు, లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మొత్తంగా మినీ జాతరను పురస్కరించుకొని మేడారం గద్దెల పరిసరాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు,రాత్రివేళల్లో వెలుగులు విరజిమ్ముతున్న హైమాస్ట్ లైట్లు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తే మేడారానికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయి.



మెడికల్ కాలనీలో బతుకమ్మ సంబరాల సందడి

- **ఐదో రోజు వేడుకల్లో పాల్గొన్న మహిళామణులు..**
- **పూల పండుగకు ప్రత్యేక ఆకర్షణగా రంగురంగుల బతుకమ్మలు**
- **డీఎస్పీ అరుణ్‌కుమార్, ఎస్ఐ సతీష్ పాల్గొన్నారు**

భద్రాచలం టౌన్ అక్టోబరు 15 (డీ డీ 9 వార్త)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు భద్రాచలం మెడికల్ కాలనీలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా ఐదో రోజు నిర్వహించిన సంబరాల్లో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలాడుతూ ఉత్సాహంగా గడిపారు. దీంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.

ఈ వేడుకలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భోగాల శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్‌కుమార్, పట్టణ ఎస్ఐ వి. సతీష్‌ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ..బతుకమ్మపండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ పూలతో బతుకమ్మలను పేర్చి జరుపుకునే ఈ పండుగ మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తుందని అన్నారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు, మహిళల కోలాటాలు, రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. మహిళల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో మెడికల్ కాలనీలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.



హాఫ్ మారథాన్ సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

- **అక్టోబర్ 17న ఉదయం 4 నుంచి 10 గంటల వరకు అమలు**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 డిడి9 వార్త

వరంగల్, హన్మకొండ, కాజీ పేట నగరాల్లో అక్టోబర్ 17న నిర్వహించనున్న హాఫ్ మారథాన్ పరుగు నేపథ్యంలో ఉదయం 4 గంటల నుంచి 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ మార్గాలు

హైదరాబాద్ నుంచి హన్మకొండకు వచ్చే వాహనాలు

ఫాతిమా సెంటర్ నుంచి మదర్ థెరిసా సెంటర్ మీదుగా ఎడమవైపు వడ్డేపల్లి చర్చి, తులసి బార్, కేయూసీ జంక్షన్, నయీంనగర్, సీపీఓ జంక్షన్ మీదుగా హన్మకొండ బస్టాండ్‌కు చేరుకోవాలి.

హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే వాహనాలు:

అశోక జంక్షన్, ములుగు రోడ్డు, పెద్దమ్మగడ్డ, కేయూసీ, తిరుమల బార్, వడ్డేపల్లి చర్చి, ఫాతిమా సెంటర్, కాజీపేట మీదుగా వెళ్లాలి.

హన్మకొండ నుంచి కరీంనగర్‌కు వెళ్లే వాహనాలు:

అశోక జంక్షన్, ములుగు రోడ్డు, పెద్దమ్మగడ్డ, కేయూసీ మీదుగా వెళ్లాలి.

ఖమ్మం నుంచి హన్మకొండకు వచ్చే వాహనాలు: సీఎస్ఆర్ గార్డెన్ జంక్షన్ నుంచి మల్లింపు మార్గంలో పోతన జంక్షన్ మీదుగా హన్మకొండకు చేరుకోవాలి.

ఈ మార్గాల్లో వాహనాలకు అనుమతి లేదు

అక్టోబర్ 17న ఉదయం 4 నుంచి 10 గంటల వరకు కింది మార్గాల్లో వాహనాలను అనుమతించరు.

1. సీఎస్ఆర్ గార్డెన్ జంక్షన్ నుంచి అదాలత్ వైపు.
2. అంబేద్కర్ జంక్షన్ నుంచి కాలేజీ జంక్షన్ వరకు.
3. ఫాతిమా జంక్షన్ నుంచి ఎన్ఐటీ వైపు.

100ఫీట్ల రోడ్డుపై ఒకవైపు మాత్రమే వాహనాలకు అనుమతి ఉంటుందని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను గమనించి, ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని,పోలీసులకు సహకరించాలని కోరారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో
పాత వస్తువుల బహిరంగ వేలం

- **అక్టోబర్ 17న ఉదయం 10 గంటలకు వేలంపాట**

ఉమ్మడి జిల్లా బ్యూరో వరంగల్ అక్టోబర్ 15 డిడి9 వార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో వినియోగంలో ఉండి, ప్రస్తుతం పాడైపోయిన పాత వస్తువులను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు పోలీస్ కమిషనరేట్ అధికారులు తెలిపారు. ఈ వేలంపాట అక్టోబర్ 17వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు హన్మకొండలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో, రాణి రుద్రమదేవి హాల్ పక్కన ఉన్న నూతన పోలీస్ కమిషనరేట్ భవనం ముందు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యక్తులు నిర్ణీత సమయానికి హాజరై వేలంపాటలో పాల్గొనవచ్చని వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయం వెల్లడించింది.

కిట్స్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 డిడి9 వార్త

కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ఎండీఎఫ్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్, సహస్ర ఉమెన్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ కె. శ్రీధర్, అధ్యాపకులు, సిబ్బంది, 500 మందికి పైగా విద్యార్థినులు పాల్గొన్నారు.





చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన
వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **రజక సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపల్లి రాజు (మైకేల్)**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 డిడి9 వార్త



మెదక్ జిల్లాలో తెలంగాణ సాయుధ పోరాట యోధురా లు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై రజక సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపల్లి రాజు (మైకేల్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం తెలంగాణ ఆత్మ గౌరవంపై దాడి అని అన్నారు. రాష్ట్రం లో మహనీయుల విగ్రహాలకే రక్షణ కల్పించలేకపోతే ప్రజల ప్రాణాలకు ఎలా భద్రత కల్పి స్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించా రు. ఈ ఘటన హోంశాఖ వైఫ ల్యానికి నిదర్శనమని విమ ర్శించారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులతో పాటు వారికి సహకరించిన వారిని కూడా గుర్తించి కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేశారు. ఘటనపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం వెంటనే స్పందిం చి 24 గంటల్లో నిందితులను అరెస్టు చేయాలని కోరారు. లేనిపక్షంలో రజకుల ఆగ్రహా న్ని చవి చూడాల్సివస్తుందని హెచ్చరించారు.మహనీయుల విగ్రహాలపై దాడులను సహిం చేది లేదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని రజక సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపల్లి రాజు (మైకేల్) స్పష్టం చేశారు.





వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ నెల 20 నుంచి వైద్య సేవలు

- **డిసెంబర్ నెలాఖరుకు పూర్తి స్థాయిలో సేవలు**
- **పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం**
- **మంత్రి పొంగులేటి**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 డిడి9 వార్త

పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా అందించ డమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమ ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో ఈ నెల 20 నుంచి పరిమిత వైద్య సేవలు ప్రా రంభించి, నవంబర్‌లో మరిన్ని సేవలు అందు బాటులోకి తీసుకొస్తా మని తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి స్థాయి వైద్య సేవలు ప్రా రంభిస్తామని వెల్లడించారు. గురువారం మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఉన్నతాధికారులతో కలిసి సూపర్ స్పెషాలి టీ ఆసుపత్రిని పరిశీలించారు. అనంతరం మా ట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజలు అత్యాధునిక వైద్యం కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవస రాన్ని తగ్గించి, వరం గల్‌లోనే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసు పత్రిని నిర్మిస్తున్న ట్లు తెలిపా రు. ప్రస్తుతం ఎంజీఎంలో రోజుకు 3 వేల మందికి పైగా వైద్య సేవలు పొందుతుండ గా, సూపర్ స్పెషాలిటీ ఆసు పత్రి పూర్తిస్థాయిలో అందు బాటులోకి వస్తే రోజుకు 4 వేల నుంచి 5 వేల మందికి సేవలు అందించే సామర్థ్యం పెరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధు లు, కలెక్టర్లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నా రు.



ఆటపాటలతో అంబరాన్నంటిన పోలీసుల బతుకమ్మ సంబరాలు

- **మహిళా పోలీసులతో కలిసి నృత్యాలు చేసిన సీపీ ఎన్. శ్వేత, డీసీపీ ధార కవిత**

వరంగల్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 డిడి9 వార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహిళా పోలీసు సిబ్బంది కోసం హన్మ కొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో గురు వారం సాయంత్రం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకల్లో వరం గల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత పాల్గొని మహిళా పో లీసులతో కలిసి సంప్రదాయ పాటలు పాడు తూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా సీపీ ఎన్. శ్వేత మాట్లాడుతూ ఆధునిక జీవన శైలికి అలవాటు పడినా మన సంస్కృతి, సంప్రదా యాలను మరచిపోకూడదని అన్నారు. విధి నిర్వహణలో నిరంతరం బాధ్యతలు నిర్వర్తించే పోలీ సు సిబ్బందికి ఇటువంటి సాం స్కృతిక కార్యక్రమాలు మాన సిక ఉల్లాసాన్ని అందిస్తా యని పేర్కొన్నారు.

ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు

సహజసిద్ధమైన పూలతో ఆకర్షణీయంగా బతుకమ్మను రూపొందించిన బరోసా సెంట ర్ సిబ్బందికి మొదటి బహు మతి అందజే శారు. బతుక మ్మ పాటలు ఆలపించిన సుబే దారి పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ స్వప్నకు ప్రత్యేక బహుమతి ప్రదానం చేసి అభి నందించారు. అనంతరం పోలీస్ హె డ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి కొలనులో బతుకమ్మల ను నిమజ్జనం చేసి గౌరమ్మకు సంప్రదాయబద్ధంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రాయల ప్రభాకర్ రావు, సురేష్, వేము ల శ్రీ నివాస్, ఇతర పోలీసు అధికారులు, మహిళా సిబ్బం ది పాల్గొన్నారు.



ఆడపిల్ల జన్మిస్తే తాతయ్య కానుక

- **ఒకేరోజు మూడు నిరుపేద కుటుంబాలకు డాక్టర్ ఎంఏ హకీమ్ ఆర్థిక చేయూత**

నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 15(డిడి9 వార్త):

పోతంగల్ మండల కేంద్రంలో పలు గ్రామాల్లో సమాజంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, తనదైన శైలిలో సామాజిక సేవలు అందిస్తున్నారు బీఆర్ఎస్ నాయకుడు, ప్రముఖ సామాజిక సేవకుడు డాక్టర్ ఎంఏ హకీమ్. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే పరమా వధిగా భావించే ఆయన, తాజాగా ఒకేరోజు మూడు వేర్వేరు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి తన ఉదారత్వాన్ని చాటు కున్నారు. ఈ సేవా కార్యక్రమాలు స్థానికంగా పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి.


ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి

రూ. 5 వేల ఆర్థిక సాయం,

పోతంగల్ మండల పరిధిలోని కొల్లూర్ గ్రామానికి చెందిన అర్చన అనే నిరుపేద మహిళకు తొలి కాన్పులో ఆడపిల్ల జన్మించిం ది. సమాజంలో ఆడపిల్లల పుట్టుకను భారంగా భావించే రోజుల్లో, ఆ నిరుపేద కుటుంబంలో సంతోషం నింపేందుకు డాక్టర్ ఎంఏ హకీమ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. "ఆడపిల్ల జన్మిస్తే తాతయ్య కానుక" అనే గొప్ప సంకల్పంతో ఆ కుటుంబానికి రూ. 5,000 నగదును అం దజేశారు. అంతేకాకుండా, పుట్టిన పాపకు మరియు తల్లికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఆడపిల్లల జన్మను గౌరవిస్తూ ఆయన చేసిన ఈ సాయం పట్ల ఆ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పక్షవాతంతో బాధపడుతున్న గంగారం కు టుంబానికి ఆపన్నహస్తం: కారేగం గ్రామాని కి చెందిన బోయి గంగారం కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఆ కు టుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న గంగారం పక్ష వాతం (పారాలిసిస్) బారినపడి మంచానికే పరిమితమయ్యాడు. సరైన వైద్యం చేయించు కోవడానికి కూడా డబ్బులు లేక ఆ కుటుంబం పడుతున్న అవస్థలను డాక్టర్ ఎంఏ హకీమ్ స్వయంగా తెలుసుకున్నారు. మానవతా దృ క్పథంతో స్పందించి, గంగారం వైద్య ఖర్చులు మరియు కుటుంబ అవసరాల నిమిత్తం తన వంతుగా నగదు రూపంలో తక్షణ ఆర్థిక సహా యాన్ని అందజేసి ధైర్యం చెప్పారు.

మైనార్టీ కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక సాయం: ఇవే కాకుండా, అదే రోజు పోతంగల్ గ్రామా నికి చెందిన ఒక నిరుపేద మైనార్టీ మహిళ కుటుంబాన్ని కూడా డాక్టర్ ఎంఏ హకీమ్ ఆదుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న ఆ కుటుంబ పరిస్థితిని చూసి చలిం చిపోయిన ఆయన, వారికి కూడా తనవంతు ఆర్థిక సాయాన్ని అందించి అండగా నిలిచారు. కులమతాలకు అతీతంగా, కేవలం పేదరిక మే ప్రామాణికంగా ఆయన చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయి.



ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ అక్టోబర్15(డిడి 9వార్త)బ్యూరో

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మె ల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం హన్మకొం డలోని మడికొండ సత్యసాయి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నా రు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్త లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చా ర్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టభ ద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొ న్నారు. ఎన్నికల సన్నాహక సమావేశానికి పాలకుర్తి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివ చ్చారు.





మామిడి తోటలో యువతతో ఏసీపీ మాటామంతి

- **గంజాయి నిర్మూలనకు యువత సహకరించాలి**
- **ఏసీపీ పింగళి ప్రశాంత్‌రెడ్డి**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15డిడి9 వార్త



గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాల ని, గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూ లన కు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కాజీపేట ఏసీ పీ పింగళి ప్రశాంత్‌రెడ్డి పిలు పునిచ్చారు. కమలాపూర్ మండలం గూడూరు గ్రామం లోని మామిడి తోటలో యువ తతో ని ర్వహించిన 'మామిడి తోటలో మాటామంతి' కార్య క్రమంలో ఆయన మాట్లాడా రు. మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను, కుటుంబాలను నాశనం చేసుకోవద్దని సూచిం చారు. గ్రామాల్లో ప్రత్యేక కమి టీలు ఏర్పాటు చేసుకుని గంజాయి విక్రయాలు, విని యోగంపై సమాచారాన్ని పోలీ సులకు అందించాలని కోరారు. యువత చదువు తోపాటు క్రీడల్లో రాణించి ఉజ్వల భవిష్యత్తును నిర్మిం చుకోవాలని అన్నారు. గ్రామా ల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలోనూ యువత భాగస్వా ములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కమలాపూర్ సీఐ నవీన్ యాదవ్, ఎస్సైలు వడ్డే దిలీ ప్, అనంతగిరి మధు, గ్రామ సర్పంచు లు, ప్రజాప్రతినిధు లు, యువత పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికుల దుస్తుల పంపిణీ

జవహర్ నగర్, సెప్టెంబర్ 15, (డీడీ9 వార్త):

దసరా పండుగను పురస్కరించుకుని జవహర్ నగర్ మున్సిపల్ సిబ్బందికి మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, దంపతులు మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ తో కలిసి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండుగ సమయంలో కార్మికుల కుటుంబాల్లో సంతోషం నింపాలనే ఉద్దేశంతో ఈ చిన్న సహాయం చేస్తున్నామని తెలిపారు. మాజీ కార్పొరేటర్ రాజ్ కుమార్ వెంకటేశ్వర్లు. బుజ్జి,శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- **హెవీ వాహనాలను ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకోవాలి**
- **కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 డిడి9 వార్త

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధి కారులను ఆదేశిం చారు. గురువారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్‌లో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమా వేశంలో ఆమె మాట్లాడారు.

హెవీ వాహనాలు, ప్రైవేట్ ట్యాక్సీలను రోడ్ల పక్కన ఇష్టా రాజ్యంగా నిలిపి ఉంచడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, ప్రమా దాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రోడ్లపై సరైన లైన్ మార్కింగ్, స్టడ్స్ ఏర్పా టు చేయాలని, హసన్‌పర్తి వైపు నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డుపై అవసరమైన ఏర్పా ట్లు చేపట్టాలని ఎన్ హెచ్ అధికారులను ఆదేశిం చారు. వంగపహాడ్ వద్ద ప్రమా దాల నివారణకు చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమా దాల నియంత్రణకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావే శంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభా కర్ రావు, ఎన్‌హెచ్ మేనేజర్ లింగయ్య, హనుమకొండ ఏసీ పీ నరసింహారావు, ఎక్సైజ్ సూపరింటెం డెంట్ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధి కారులు పాల్గొన్నారు.





కొప్పులలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- **కొప్పులలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు**
- **బాల త్రిపుర సుందరి అవతారంలో లలితా అమ్మవారి దర్శనం**
- **వాడవాడలా అమ్మవారి ఊరేగింపు.. భక్తులకు ఆశీస్సులు**


శాయంపేట,అక్టోబర్ 15, డిడి 9వార్త

హన్మకొండ జిల్లా శాయంపేట మండలం లోని కొప్పుల గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో,ఆధ్యాత్మిక వా తావరణంలో వైభవంగా కొనసాగుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు దుర్గ అమ్మవారు లలితా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించడం తో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.అమ్మవారి దివ్యరూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా లలితా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా గ్రామంలోని వాడవాడలా తీసుకెళ్లారు.అమ్మవారి ఊరేగింపు సాగిన ప్రతి వీధిలోనూ భక్తులు భక్తిశ్రద్ధలతో స్వాగతం పలుకుతూ దర్శించుకున్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు తమ కుటుం బాలపై ఉండాలని కోరుకుంటూ పూజలు నిర్వహించారు.అమ్మవారి ఊరేగింపుతో కొప్పుల గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తి,విశ్వాసం,సంప్ర దాయాల సమ్మేళనంగా ఉత్సవాలు కొన సాగుతున్నాయి.మహిళలు ప్రత్యేక కోలా టాలతో గ్రామాన్నంత ఉచ్చహ పరిచారు.

గ్రామం సుభిక్షంగా

ఉండాలని భక్తుల ప్రార్థనలు...

శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్నా యి. గ్రామంలోని ప్రజలందరూ అమ్మవా రిని దర్శించుకుని తమ గ్రామాన్ని చల్లగా చూడాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని,రైతుల ఇళ్లలో ఆనందం వెల్లి విరియాలని వేడుకున్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కల గాలని,ప్రతి కుటుంబం సిరిసంపదలతో తులతూగాలని లలితా త్రిపుర సుందరి అమ్మవారిని ప్రార్థించారు. అమ్మవారి ఆశీ స్సులతో గ్రామంలో శాంతి,సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ఆకాంక్షించారు. తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక సంప్ర దాయాలను కొనసాగిస్తూ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పాల్గొనడం గ్రామ సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. అమ్మవారి దర్శనంతో కొప్పుల గ్రామం భక్తిమయంగా మారింది.ఈ కార్యక్ర మం లో బావాని మాలాదార స్వాములు, పిల్లలు, పెద్దలు ఊరంతా పాల్గొని అట పాటలతో అమ్మవారి ఊరేగింపు చల్లని దీవెనలు ఇవ్వమని వేడుకున్నారు.



ఆలుబాకలో కిరాణా షాపులో చోరీ.. రూ.30 వేల సొత్తు అపహరణ!

వెంకటాపురం, అక్టోబర్ 15 (డీడీ9 వార్త):

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామంలో కిరాణా షాపులో దొంగలు చోరీకి పాల్పడ్డారు. బుధవారం రాత్రి షాపు పైకప్పు రేకులను పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు నగదు, సిగరెట్ పెట్టెలను అపహరించారు. ఈ ఘటనలో సుమారు రూ.30 వేల ఆస్తి నష్టం జరిగినట్లు షాపు యజమాని సలాది గోపి తెలిపారు. రోజువారీ వ్యాపారం ముగించుకుని బుధవారం రాత్రి 9 గంటలకు దుకాణం మూసివేసి ఇంటికి వె ళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. గురువారం ఉదయం షాపు తెరిచి చూడగా పైకప్పు రేకులు పగిలి ఉండటంతో పాటు వస్తు వులు చిందరవందరగా కనిపించాయని తెలిపారు. కౌంటర్‌లో ఉన్న రూ.15 వేల నగదు, మరో రూ.15 వేల విలువైన సిగరెట్ పెట్టెలు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించి స్థానిక పోలీసుల





కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిం చారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

జైభవాని దుర్గ మండల్ నిత్య అన్నదానం
కార్యక్రమం. నేటికీ ఐదవ రోజు

ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం (డిడి 9 వార్త)

తలమడుగు మండలం ఝరి (శేకుగూడ). గ్రామంలో. జై భవాని దుర్గా మండల్ ఆధ్వర్యంలో. నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా. గ్రామానికి చెందిన. సిడం మహేశ్వర్(టీచర్) జంగు భాయ్ దంపతులు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామంలో యువకులు అందరూ కలిసి కట్టుగా. నిత్య ఉపవాసం ఉంటూ. మత్తు పానీయాలకు దూరంగా ఉంటూ. ఈ యొక్క కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన దాత. మహేష్ టీచర్ మాట్లాడుతూ గ్రామం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం. అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఆధ్యాత్మిక భావాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని. ఆయన అన్నారు ఇలాగే ప్రతి గ్రామంలో కూడా యువత కొలిసి కట్టుగా ఉంటూ చెడు వ్యసనాలకు బానిస కాకుండా అధ్యాత్మిక కార్యక్రమాలుకార్యక్రమం నిర్వహించాలన్నారు. రోజు నిత్య కార్యక్రమం నిర్వహిస్తున్న యువకులను గ్రామస్తులు. మరియు దాత మహేష్ టీచర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో. గ్రామస్తులు మహిళలు యువకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.





కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడి కి సన్మానం

- **మైనార్టీ నాయకులకు కాంగ్రెస్‌లో కీలక బాధ్యతలు**

ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :=డిడి9 వార్త న్యూస్)

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో కాంగ్రెస్ పార్టీలో ని మైనారిటీ విభాగన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు మైనార్టీ వర్గాలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో నూతన కమిటీ సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని పార్టీ నాయకులు ఆకాంక్షించారు. ఈ మేరకు ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మైనార్టీ కమిటీ సభ్యులను శాలువాలతో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి జనరల్ సెక్రటరీ ఏనుగు లక్ష్మా రెడ్డి, డిసిసి కార్యదర్శి రమేషలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన మహమ్మద్ ముస్తఫా, జిల్లా మైనార్టీ సెక్రటరీగా ఎన్నికైన అబ్దుల్ రషీద్, ఇచ్చోడ మండల మైనార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ ఇక్బాల్‌లను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మైనార్టీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ సభ్యుల నియామకంతో ఇచ్చోడ మండలంలో మైనార్టీ విభాగం కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగుతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు.



ఎత్తోండ ప్రాథమిక సహకార సంఘం నూతన చైర్మన్‌కు ఘన సన్మానం

నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 15 (డిడి9వార్త):

కోటగిరి మండలం లోని ఎత్తోండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) నూతన చైర్మన్‌గా నియమితులైన కోనేరు వెంకట సుబ్బారావును బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో ఘనంగా సన్మానించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.


ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పీఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సోంపూర్ పోచీరాం మాదిగ, ముఖ్య నాయకులు జలయ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారితో పాటు ఎంఆర్‌పీఎస్ ముఖ్య కార్యకర్తలు సంఘురి సాయిలు, నాగరాజు మాదిగ తదితరులు కలిసి నూతన చైర్మన్ వెంకట సుబ్బారావుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు.

రైతులకు సకాలంలో సేవలు అందాలి: పోచీరాం మాదిగ

ఈ సందర్భంగా సోంపూర్ పోచీరాం మాదిగ మాట్లాడుతూ.. నూతన పాలక వర్గానికి, చైర్మన్‌కు రైతుల పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సహకార సంఘాల ద్వారా రైతులకు అందే సేవలు అత్యంత కీలకమని గుర్తుచేశారు. ముఖ్యంగా రైతులకు అవసరమైన కింది వసతులను సకాలంలో అందించాలని కోరారు:

* ఎరువులు, విత్తనాలు: వర్షాకాలం, యాసంగి సీజన్లకు అనుగుణంగా రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను, ఫర్టిలైజర్స్ (ఎరువులను) ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలి.
* డీఏపీ సబ్సిడీ: ప్రభుత్వం అందించే డీఏపీ సబ్సిడీ ప్రయోజనాలు అర్హులైన ప్రతి రైతుకూ సకాలంలో చేరేలా చూడాలి.
* వ్యవసాయ రుణాలు: పెట్టుబడుల కోసం రైతులు ఇబ్బంది పడకుండా అన్ని రకాల పంట రుణాలు, సబ్సిడీ లోన్లను బ్యాంకుల ద్వారా వేగంగా మంజూరు చేయాలి.

వ్యవసాయం, పాడి పంటలు సముచితంగా సాగాలని, రైతాంగం క్షేమంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నూతన చైర్మన్ నేతృత్వంలోని పాలకవర్గం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, మంచి సేవలను అందించి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్‌తో రాజీ కుదిరిందా?

- అందుకే తూంకుంటలో అక్రమ షెడ్ల కూల్చివేతకు బ్రేక్ పడిందా?
- అక్రమ షెడ్డు ప్రారంభానికి టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారం
- తొలుత కూల్చివేత ఖాయమన్నారు....
- ఆ తర్వాత నోరు మెదపలేదు....
- చర్చనీయాంశంగా తూంకుంట కథ కిచెన్ ఎదురు షెడ్డు
- పిర్యాదులొచ్చిన పట్టించుకోరంటూ ఆవేదన
- కీసర టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై అవినీతి వెల్లువ ....
- అధికారుల సాక్షిగా 8 అక్రమ షెడ్డులు ప్రారంభం
- కథ కిచెన్ వెనుక భారీ షెడ్డు(ఫంక్షన్ హాల్) విషయంలో ఇదే తీరు
- అప్పటి టౌన్ ప్లానింగ్ అధికారులకు కలెక్టర్ చివాట్లు
- అయిన అధికారుల తీరు మారింది లేదు
- ఇంతకు ముందు అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాస్తే
- ఇప్పటి టౌన్ ప్లానింగ్ అధికారులు ఏకంగా బారులు తెరిచారు
- అక్రమాస్తులు కూడబెట్టడం లో ఉన్న శ్రద్ధ
- అక్రమ నిర్మాణాలు కూల్చడం లో లేదా అంటున్న స్థానికులు....

అక్టోబర్ 15.డిడి9 వార్త
ఇన్వెస్టిగేషన్ విభాగం, హైదరాబాద్:
























.అక్రమ షెడ్డుల నిర్మాణాలను కూల్చి వేసేందుకు కంకణం కట్టుకున్న టిపిఒ మేఘన ఉన్నట్టుండి మౌనంగా ఉండడానికి వెనుక మాజీ సర్పంచ్ తో రాజీ కుదిరిందా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అందుకే తూంకుంట మాజీ సర్పంచ్ కథ కిచెన్ ఎదురుగా రహదారి వెంబడి నిర్మించిన షెడ్డులను కూల్చలేదనే ప్రచారం జోరుగా సాగుతోంది.తొలుత కూల్చివేత ఖాయమన్న టీపీఓ ఆ తరువాత ఆ ఊసే మరిచిపోవడం వెనుక మాజీ సర్పంచ్ వేసిన పాచికలు పారడమే అని ఏ నలుగురు నోట విన్న ఇదే మాట వినపడుతుంది.ఇదే తూంకుంట కథ కిచెన్ వెనుక భారీ షెడ్డు (ఫంక్షన్ హాల్) విషయంలో అప్పటి టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ కూడా ఇలాగే చేసి జిల్లా కలెక్టర్ తో చివాట్లు తిని సెలవు ల్లో కొన్నాళ్లు అజ్ఞాత వాసం చేసాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.అప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారుల తీరును ఎండగడుతూ డిడి9 వార్త సంధించిన వరుస కథనాలు వలనే ఇలాంటి పరిస్థితి తలెత్తిందనే మాట అందరి నోట వినిపించింది. అక్రమార్కులకు నిద్ర పట్టకుండా చేయడం తో పాటు అక్రమ నిర్మాణాదారులకు అండగా ఉన్న అవినీతి అధికారులను ముప్ప తిప్పలు పెట్టిన విషయం విధితమే.అసలేం జరిగిందో గుర్తుచేసుకుంటే టిపిఒ శ్రీధర్ రెవెన్యూ అధికారులతో కలిసి భారీ షెడ్డు(కథ కిచెన్ వెనుక ఫంక్షన్ హాల్)అక్రమం అని తేల్చి కూల్చినారు. ఆ తరువాత కూల్చిన చోటే నిర్మాణాలు చేపట్టి అక్రమార్కులు అందరినీ ఆశ్చర్యానికి గురి చేసారు.కూల్చిన తరువాత లక్షల్లో ముడుపులు చేతులు మారడం అందులో టౌన్ ప్లానింగ్ అధికారి చేతివాటం ఉందని స్థానికులు బహిరంగంగానే విమర్శించారు.టౌన్ ప్లానింగ్ అధికారి తీరు పై డిడి9 వార్త వరుస కథనాలు ప్రచురించి అక్రమ షెడ్డు చుట్టూ జరిగిన అవినీతిని బట్టబయలు చేసింది. దీంతో అప్పటి జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం తో టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ సెలవు పెట్టి పత్తా లేకుండా పోయారని ఆరోపణలు వినిపించాయి.అందుకే ఆ భారీ షెడ్డు (ఫంక్షన్ హాల్)నేటికి ప్రారంభానికి నోచుకోలేదు అని స్థానికులు చెబుతున్నారు. అసలే వివాదాలకు కేంద్ర బిందువు గా మారిన కథ కిచెన్ ప్రాంతం మరోసారి వార్తల్లోకి నిలిచింది.తూంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ ప్రధాన రహదారి వెంబడి నిర్మించిన

ఎనిమిది అక్రమ షెడ్డులను కాపాడడం కోసం టౌన్ ప్లానింగ్ అధికారుల విశ్వ ప్రయత్నాలు చేశారు.పిర్యాదులు వస్తే పట్టించుకోకుండా కార్యాలయాలకు సైతం సరిగా రాకుండా ఫోన్ లకు సైతం స్పందించకుండా ఉంటూ సామాన్యుల కోసం పని చేస్తున్న అధికారులు,ప్రజా సమస్యలను గాలికి వదిలి అక్రమార్కులకు అండగా ఉంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.తూంకుంట షెడ్ల వ్యవహారం జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసే స్థాయికి వచ్చిన స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాలు కళ్లకు కనపడకపోవడం విడ్డూరం.రోజు రోజుకు చర్చనీయాంశంగా మారిన అక్రమ షెడ్డుల వ్యవహారం పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కీసర టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి అక్రమనిర్మాణాలకు పరోక్షంగా మద్దతు ఇస్తూ విచ్చలవిడిగా అవినీతికి పాల్పుడుతున్నారనే ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.

కలాం సేవలు చిరస్మరణీయం

డిడి9 వార్త గుడిహత్నూర్:

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి, శాస్త్ర సాంకేతిక రంగానికి కలాం చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఆయన జీవితం, క్రమశిక్షణ, పట్టుదల, విద్య పట్ల నిబద్ధత యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కలలుగని వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలన్న కలాం సందేశాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మోహితే మారుతి, ఆడే జైపాల్, మైనార్టీ అధ్యక్షుడు సమీర్ ఖాన్, లింగాపూర్ ఉపసర్పంచ్ మొతివార్ గణపతి, కార్యదర్శి రాథోడ్ రమేష్, రాథోడ్ నాందేవ్, ఆడే రామేశ్వర్, తెలంగే కైలాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూములపై కబ్జాలు తొలగింపు

- **ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు: కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నిజామాబాద్, అక్టోబర్ 15 (డిడీ 9వార్త):

ప్రభుత్వ భూముల ఆక్రమణలను సహించేది లేదని, కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. నగరంలోని ముజాహిద్ నగర్‌లో సర్వే నంబర్ 2545లో ఉన్న 18 ఎకరాల ప్రభుత్వ భూమిలో 13 గుంటలు ఆక్రమణకు గురైనట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రెవెన్యూ, నగరపాలక సంస్థ అధికారులు సర్వే నిర్వహించి, జేసీబీల సహాయంతో ఆక్రమణలను తొలగించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలు గుర్తిస్తే వెంటనే తొలగించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.




తహసీల్దార్‌కు మానవ హక్కుల సంఘం ప్రతినిధుల వినతి

డిడి9 వార్త గుడిహత్నూర్:

ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఉమ్మడి జిల్లా 0418 కోఆర్డినేటర్ జాదవ్ కాంతారావు, 0418 యూనిట్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్యాల శ్రీకర్ గుడిహత్నూర్ తహసీల్దార్ కవితారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ, అధికారుల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి తమ సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యూనిట్ బృందం సభ్యులు సౌకత్, అశోక్, అంకుష్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బతుకమ్మ సంబరాలు

మెదక్ అక్టోబర్ 15 (డిడీ 9వార్త)

మెదక్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కమిషనర్ వై. నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ మహిళా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ దుస్తుల్లో మహిళలు ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జోనల్ కమిషనరేట్‌కు కూతవేటు దూరంలో అక్రమ నిర్మాణాలు!

- జోనల్ కమిషనరేట్‌కు కూతవేటు దూరంలో అక్రమ నిర్మాణాలు!
- 20 రోజులుగా ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోని అధికారులు
- పని పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధమైనా స్పందన శూన్యం..
- పక్కనే మరో షెడ్ శరవేగంగా నిర్మాణం



శేరిలింగంపల్లి,అక్టోబర్ 15,(డిడి9 వార్త):

శేరిలింగంపల్లి జోనల్ కమిషనరేట్‌కు కూతవేటు దూరంలోనే అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నా అధికారులకు కనిపించడం లేదా? నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటి నుంచే సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా, 20 రోజులుగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి నిర్మాణ పనులను నిలిపివేయాల్సిన అధికారులు మౌనం వహించడంతో, అక్రమ నిర్మాణదారులకు రెచ్చిపోతున్నారు. దీంతో శేరిలింగంపల్లి జోనల్ కమిషనరేట్ కూత వేటు దూరం లో ఉన్న మస్జిద్ బండా శ్రీ రామ్ నగర్ కాలనీ లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి ఎవరొచ్చి ఏం అంటారులే అనుకున్నారు కాబోలు భారీ షెడ్డు నిర్మాణం చేపట్టేశారు ఇన్ స్టా మార్ట్ బోర్డు తగిలించేశారు మరో పక్క షెడ్డు మీద షెడ్డు కట్టేశారు,ఎదురుగా మరో షెడ్డు శరవేగంగా నిర్మాణాలు చేపట్టారు.ఫలితంగా నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో తమ నిర్మాణాలను ఎవరూ అడ్డుకోలేరనే ధీమా అక్రమ నిర్మాణదారుల్లో వ్యక్తమవుతుంది. ఇప్పటికే భారీ షెడ్డు,మరో షెడ్ మీద షెడ్డు నిర్మాణం పూర్తికాగా, దాని పక్కనే మరో షెడ్ నిర్మాణ పనులు కూడా ప్రారంభించడం గమనార్హం.

ఫిర్యాదులు చేసినా ఫలితం లేదా?

అక్రమ నిర్మాణాలు శేరిలింగంపల్లి పల్లి సర్కిల్ కోకొల్లాలుగా వెలుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడం గమనార్హం పిర్యాదులు ఇచ్చిన పట్టించుకోక పోవడంతో అధికారుల అజమాయిషీ లోపం కొట్టొచ్చినట్టు కనపడుతుందని అనడానికి సజీవ సాక్ష్యాలుగా ఈ నిర్మాణాలే కనపడుతున్నాయి. అక్రమ నిర్మాణాలు ప్రారంభమైనప్పుడే స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. కానీ 20 రోజులుగా ఫిర్యాదులు చేస్తున్నా చర్యలు లేకపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. జోనల్ కమిషనరేట్‌కు అతి సమీపంలోనే పరిస్థితి ఇలా ఉంటే, అధికారుల పర్యవేక్షణకు దూరంగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.





ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తయిన నిర్మాణంపై నిబంధనల ప్రకారం విచారణ జరిపి, జీరో అనుమతులు తో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న మారుతి నగర్ లోని భారీ షెడ్డు (ఇన్ స్టా మార్ట్)మరియు షెడ్డు మీద షెడ్డు (రాంరెడ్డి చికెన్ షాప్)వాటి పక్కన ప్రారంభమై వేగవంతంగా నిర్మాణం చేపడుతున్న మరో షెడ్డు ల పై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు ముక్త కంఠంతో కోరుతున్నారు , ఫిర్యాదులను బుట్టదాఖలు చేస్తున్న అధికారుల పై కూడా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అక్రమ నిర్మాణాలు పూర్తయ్యే వరకు వేచి చూసి, ఆ తర్వాత స్పందించడం అధికారుల విధి నిర్వహణలో భాగమా? లేక ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారా? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలి.



కోటగల్లి పాఠశాలకు మహర్దశ..
పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి

- రూ.6 కోట్లతో ఆధునిక విద్యా ప్రాంగణం

నిజామాబాద్, అక్టోబర్ 15 (డీడీ 9వార్త):

నిజామాబాద్ నగరంలోని కోటగల్లి బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మహర్దశ పట్టనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.6 కోట్ల నిధులు మంజూరు చేసింది. గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మేయర్ ఉమారాణితో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన అందించేలా సుమారు మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో పాఠశాలను అభివృద్ధి చేయనున్నారు. ఇందులో భాగంగా అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, కంప్యూటర్ గదులు, తాగునీటి సదుపాయాలు, క్రీడా మైదానం వంటి ఆధునిక వసతులు కల్పించనున్నారు. నిర్మాణానికి అవసరమైన సమగ్ర ప్రణాళిక రూపొందించి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెండు తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను మంజూరు చేయగా, అర్బన్ నియోజకవర్గానికి కోటగల్లి పాఠశాలను, బోధన్ నియోజకవర్గానికి నవీపేటను ఎంపిక చేశారు. ఈ పాఠశాలల ఏర్పాటుతో విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, కార్పొరేటర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.




గిరిజన తండాలకు మిషన్ భగీరథ నీళ్లు



- 11 నివాస ప్రాంతాలకు రక్షిత మంచినీటి సరఫరాకు కలెక్టర్ ఆదేశం

నిజామాబాద్, అక్టోబర్ 15 (డీడీ 9వార్త):

మంచిప్ప రిజర్వాయర్ కారణంగా మిషన్ భగీరథ పైప్‌లైన్లు అందని అమ్రాబాద్ సహా 11 నివాస ప్రాంతాలకు రక్షిత మంచినీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం మోపాల్ మండలం అమ్రాబాద్ తండాను సందర్శించిన ఆమె, తాగునీటి సమస్యలను స్థానిక గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. బోరుబావులపైనే ఆధారపడుతున్నామని వారు కలెక్టర్‌కు వివరించారు. స్పందించిన కలెక్టర్, అన్ని తండాలకు నీరు అందించేలా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అనువైన ప్రదేశంలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించి జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి సరఫరా కల్పించాలని సూచించారు. వర్షాభావం, తగ్గుతున్న భూగర్భ జలాల నేపథ్యంలో రైతులు వరికి బదులుగా పప్పుదినుసులు, మొక్కజొన్న, జొన్న వంటి తక్కువ నీటితో పండే పంటలు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాజేంద్రకుమార్, మిషన్ భగీరథ ఈఈ రాకేష్, తహసీల్దార్ రేఖ, సర్పంచ్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.









రూ.6 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్

- కోటగల్లి బాలికల పాఠశాల ఎంపిక

నిజామాబాద్, అక్టోబర్ 15 (డీడీ 9వార్త):

నగరంలోని కోటగల్లి బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.6 కోట్ల నిధులు మంజూరు చేసిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పాఠశాలను పరిశీలించారు. జిల్లాలో రెండు పబ్లిక్ స్కూళ్లను ఎంపిక చేయగా, అర్బన్ నియోజకవర్గానికి కోటగల్లి పాఠశాలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఇక్కడ సుమారు 2 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, అవసరాలకు అనుగుణంగా నిధులు పెంచాల్సి ఉందన్నారు. త్వరలో డీపీఆర్ సిద్ధం చేసి టెండర్లు పిలుస్తామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, మేయర్ ఉమారాణి, కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.





జర్మనీలో ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

- మూడు నెలల జర్మన్ భాషా కోర్సు ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, అక్టోబర్ 15 (డీడీ 9వార్త):

జర్మనీలో ఉద్యోగ అవకాశాలు పొందాలనుకునే యువతీ యువకులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత జర్మన్ భాషా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఐటీఐలో శిక్షణ తరగతులను ప్రారంభించారు. నర్సింగ్, కార్పెంటర్, ఫిజియోథెరపీ తదితర రంగాల్లో జర్మనీలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా అర్హులకు మూడు నెలల పాటు ఉచితంగా భాషా శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణలో ఉత్తీర్ణులైన వారికి వీసా, ఉద్యోగ అవకాశాల కల్పనకు సహకారం అందిస్తామని వివరించారు. యువత తరగతులకు క్రమం తప్పకుండా హాజరై భాషపై పట్టు సాధించాలని సూచించారు. యువతకు ఉపాధి కల్పనలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి, శిక్షణ అధికారి విజేత, ఐటీఐ ప్రిన్సిపాళ్లు యాదగిరి, విద్యాసాగర్, జర్మన్ భాషా బోధకుడు ధీరజ్, కార్పొరేటర్ జగదీశ్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500204. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.